# GOVERNMENT DEGREE COLLEGE, NAGARI

## NSS UNIT

## Regular Activity Register 2019-20.

**ORGANIZED BY**

**Dr.M.Bhaskar Reddy,**

Principal, Govt. Degree College, Nagari.

**&**

**Dr.M.DharmaRao,**

Programme Officer, NSS Unit, Govt. Degree College, Nagari


Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# యోగాతో ప్రశాంతత


చారు. విద్యానికేతన్ కరస్పాండెంట్ బాలసరస్వతి మాట్లాడుతూ యోగా ఆచరణ క భాగ్యమైతే అదే జీవనానికి ఆరోగ్యభాగ్యం అన్నారు. కార్యక్రమంలో మంజుల, బీ.ఎల్.నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు. **జ్ఞానజ్యోతిలో :** యోగా వ్యక్తి జీవనశైలిలో మానసిక శారీరక సమతుల్యతకు ఆలోచన శక్తిని యోగా సమకూర్చుతుందని జ్ఞానజ్యోతి విద్యామందిర్ ప్రిన్సిపాల్ హరినాథరెడ్డి అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రకాష్‌రాజు, లెక్చరర్ అపరంజి తదితరులు పాల్గొన్నారు. **హిమజలో:** పుత్తూరులోని హిమజలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని విద్యాసంస్థల ఆవరణంలో యోగాసాధనను విద్యార్థులచే చేయించారు. ప్రతిరోజు యోగాను ఆచరించాలని విద్యాసంస్థల కరస్పాండెంట్ సురేంద్రరాజు తెలిపారు. కార్యక్రమంలో నిషిధరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరి : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం, మేధాశక్తికి దోహద పడుతుందని



శ్రీసిటీలో

నగరి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అరుణకుమార్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా డిగ్రీ కాలేజీలో కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాటాడుతూ యోగా వల విద్యార్థుల్లో ఒత్తిడికి



నగరి డిగ్రీ కాలేజీలో

జూనియర్ కాలేజీలో యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**సత్యవేడు:** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీసిటీలో యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 6 గంటలకు విజిటర్స్ సెంటర్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. యోగా శిక్షకులు బెంగళూరు స్వామి వివేకానంద అనుసంధాన సంస్థాన్‌కు చెందిన వెంకటేశ్వరులు, నెల్లూరులోని రెడ్డి యోగా కుటీర్‌కు చెందిన శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు వేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో యోగా ప్రాచీన భారతావని మానవాళికి అందించిన అమూల్య బహుమతి అని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమం శ్రీసిటీ జనరల్ మేనేజర్ సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో శ్రీసిటీ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్‌కామత్, సెక్యూరిటీ అధికారి వై.రమేష్, శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, ట్రిపుల్‌ఐటీ, చిన్మయా విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

**వరదయ్యపాళెం:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వరదయ్యపాళెంలో శుక్రవారం వన్‌హ్యూమానిటీ కేర్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోవర్ధనపురం పాఠశాల విద్యార్థులు యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ నిర్వాహకులు సునీల్ దాసాజీ మాట్లాడుతూ యోగాతోనే మానసిక వికాసం సాధ్యమన్నారు. ప్రపంచానికి యోగా విశిష్టతను భారతావని పరిచయం చేసిందని

సాక్షి 22/6/2019.

## మన నగరి

# యోగాతో ఆరోగ్యం



ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల యోగా సాధన

పుత్తూరు:యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని బ్రహ్మకుమారీస్ పుత్తూరు సేవా కేంద్రం ఇన్‌చార్జి చంద్రకళ తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం యోగా సాధన చేయడం ద్వారా రోగాలు దరిచేరవని తెలిపారు. అలాగే దీర్ఘకాలిక రోగాలు సైతం నయమవుతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర నాయుడు మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఏకాగ్రత పెంపొందించుకోవడంతో పాటు సమర్థవంతంగా పనిచేయడానికి శక్తిని పొందవచ్చని చెప్పారు. అనంతరం విద్యార్థులతో యోగా సాధన చేయించారు. అలాగే పట్టణంలోని హిమజ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చైర్మన్ సురేంద్రరాజు, వేదవ్యాస విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ బాలసరస్వతి, జ్ఞానజ్యోతి విద్యామందిర్‌లో కరస్పాండెంట్ ప్రకాష్‌రాజు, ప్రిన్సిపాల్ హరినాథ్‌రెడ్డి, బాలికల జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుజాతమ్మ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో యోగాను సాధన చేయించారు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విజయపురం :యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విజయపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జయదేవ్ తెలిపారు. పన్నూరు, జంబాడ, శ్రీహరిపురం, విజయపురం పాఠశాలల్లో శుక్రవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో ప్రజలు వివిధ రోగాలతో బాధపడుతున్నారని తెలిపారు. యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు.

### నగరిలో

నగరి పట్టణం, రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వం పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా వల్ల కలిగే లాభాలను వివరించారు. పీసీఎన్, అక్షయ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అలాగే నగరి డిగ్రీ కళాశాలలో యోగా శిక్షణ చేపట్టారు. ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ యోగా చేస్తున్న కొద్ది శరీరం తేలికవుతుందన్నారు. జీవనశైలిలో మంచి మార్పొస్తుందన్నారు. శరీర బరువును నియంత్రించుకోవచ్చని చెప్పారు.

### యోగాతో మానసిక ప్రశాంతత

నింద్ర: యోగాతో మానసిక ప్రశాంతత ఏకాగ్రత అలవడుతుందని అరూరు జిల్లా పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ రాజు తె ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రం విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యో కలిగే లాభాలను వివరించారు. చిన్నతనం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచి అనంతరం పిల్లలతో యోగాసనాలు వేయిం

> Activity: Vanam - manam.

## మొక్కలు నాటడాన్ని ఉద్యమంగా చేపట్టాలి



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ డా.కె.అరుణకుమార్, సీఐ సాయిప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు

**నగరి, న్యూస్‌టుడే:** మొక్కలు నాటడాన్ని ఉద్యమంగా చేపట్టాలని నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డా. కె. అరుణకుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పోలీసు శాఖతో కలసి వనం-మనం కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి వారివారి స్థాయిలో మొక్కలు నాటే కార్యక్ర మాన్ని ప్రోత్సహించాలన్నారు. సీఐ సాయిప్రసాద్ మాట్లా డుతూ వనాలు మానవాళికి ప్రాణవాయువుని అందిస్తా యని, వర్షాలు కురిపిస్తాయన్నారు. విద్యార్థులు గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు వంద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ధర్మారావు, అధ్యాపకులు భాస్కరరెడ్డి, రాధయ్య, గంగయ్య, సుబ్రహ్మణ్యం, వెంకటరత్నం, కరిముల్లా, వాసవి, పద్మావతి, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

July 12, 2019

ఈనాడు

---

ఆంధ్రజ్యోతి

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

July 12, 2019

నగరి, జూలై 12: సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని నగరి సీఐ సాయిప్రసాద్ కోరారు. శుక్రవారం నగరి డిగ్రీ కాలేజీలో వనం-మనం కార్యక్ర మంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చ దనం పరి శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని అందుచేత ప్రతి ఒక్కరు విధిగా కళాశాలలో, నివాసాల్లో, వీధుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటాలని, వాటి వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా దీనిపై దృష్టి సారించాలన్నారు. ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి ఒక మొక్క నాటితే జీవితంలో ఎంతో మేలు కలుగు తుందన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధ్యా పకులు భాస్కర్ రెడ్డి, ధర్మారావు, సుబ్రహ్మణ్యం, గంగయ్య, కరింబుల్లా, మోహనయ్య, గోవిందరాజులు, తదితర అధ్యాపకులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నగరి డిగ్రీ కళాశాల ఆవరణంలో మొక్క నాటుతున్న సీఐ సాయిప్రసాద్, ప్రిన్సిపాల్

---

## డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం



మొక్కలు నాటుతున్న సీఐ, ప్రిన్సిపల్

నగరి: పట్టణ పోలీసుశాఖ వారి సహకారంతో స్థానిక నగరి డిగ్రీ కళాశాలలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్క లు నాటారు. సీఐ సాయిప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాటించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోలీసులు వంద మొక్కలు నాటడం ప్రత్యే కంగా నిలిచింది.

July 12, 2019

---

## డిగ్రీ కళాశాలలో వనం-మనం

**నగరి, జూలై 12, (ప్రభన్యూస్)** నగరి డిగ్రీ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో వనం - మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి సీఐ సాయి ప్రసాద్ పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ అరుణ కుమారి మాట్లాడుతూ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందువల్ల ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ వారు వంద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ధర్మారావు, సీనియర్ అధ్యాపకులు డా. భాస్కర్ రెడ్డి, రాధయ్యా, గంగయ్య, సుబ్రమణ్యం, వెంకటరత్నం, కరీముల్లా, వాసవి, పద్మావతి, అధ్యాపకులు, నగరి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మోహనయ్య, గోవిందరాజులు, మిగిలిన సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రభ

July 12, 2019.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

నగరి, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ శతజయంతి సంద ర్భంగా ప్రారంభించిన 'జాతీయ సేవా పదకం' ప్రారంభించి నేటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.అరుణకుమార్ పేర్కొ న్నారు. కళాశాలలో మంగళవారం జరిగిన ఎన్ఎస్ఎస్ దినోత్సవ ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. మనోహర్, ఎన్.ఎస్.ఎస్. అధికారి ధర్మారావు, అధ్యాపకులు భాస్కరరెడ్డి, సుకుమార్‌రెడ్డి, రాధయ్య, మన్యం నరసిం హులు, పీఎస్‌రావు, విద్యా ర్థులు పాల్గొన్నారు.




**నగరి**

శ్రీనివాస: కాప్పాన్(త)

ఎస్.ఎం.సి: గద్దలకొండ గణేష్

రాజేశ్వరి: ఒత్త సెరుప్పు(త)

**పుత్తూరు**

శ్రీనివాస: గద్దలకొండ గణేష్(ఉ.రా) బందోబస్త్(మ)

**నింద్ర**

ఎస్వీ టాకీసు: కాప్పాన్ (త)

✦ నగరి ప్రభుత్వ బాలి కల జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రిన్సి పల్ రఘుపతి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 'సమాజ సేవలో విద్యా ర్థులు వారి పాత్ర' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు.

## వడమాలపేటలో..

వడమాలపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవాగు ణాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ బాలసుబ్రమణ్యం కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఎన్ ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మట్లాడుతూ విద్యార్థి దశలో కష్టపడి చది విన ప్రతి ఒక్కరూ నిజజీవితంలో ఉన్నత శిఖరాలను అధి రోహిస్తారన్నారు. యువత చేతుల్లోనే దేశ భవిత ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాకరణ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో అధ్యా పకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి, ఎన్ఎస్ఎస్ పీవో సుధాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పుత్తూరులో..

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రనాయుడు పేర్కొన్నారు. మంగళ వారం జాతీయ సేవా పథకం వారోత్సవాల్లో భాగంగా పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాల, పుత్తూరు బాలికల జూనియర్ కళాశాల, గొల్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు కార్యక్ర మాలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వ హించి బహుమ




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డా.అరుణకుమార్




పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న బాలసుబ్రమణ్యం





పుత్తూరు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రాజేంద్రనాయుడు

# విద్యార్థులు సేవతో దేశభక్తిని చాటాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు

పుత్తూరుటౌన్, సెప్టెంబరు 24: విద్యార్థిని, విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వంటి జాతీయ సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవచేసి దేశభక్తిని చాటుకోవాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర నాయుడు పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ గోల్డె న్ జూబ్లీడే సందర్భంగా పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే క్రమ శిక్షణ, దేశభక్తిని అలవరచుకోవచ్చునని తెలి పారు. అంతేగాక ఈ కార్యక్రమాల్లో పాల్గొంటే వారి ద్వారా పొందే సర్టిఫికెట్లతో, ఉద్యోగ, ఉపాధి అవకాశాలల్లో అదనపు మార్కులు సాధించుకోవచ్చన్నారు. కార్యక్ర మంలో కో-ఆర్డినేటర్ అరుణకుమారి, సుబ్బా రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొ న్నారు.ఎన్ఎస్ఎస్‌డే జూబ్లీడేను పుత్తూరు







నగరి, పుత్తూరు డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతున్న రఘుపతి, రాజేంద్ర నాయుడు

వేదవ్యాస డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ బలరాం పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. **నగరి:** నగరి బాలికల జూనియర్ కళాశా లలో మంగళవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా జరి గింది. ప్రిన్సిపాల్ రఘుపతి మాట్లాడుతూ సమాజ సేవలో విద్యార్థులు వారి పాత్ర గురించి ఆయన వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు సామాజికసేవపై కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి బ్రహ్మానందం, అధ్యాపకులు సుదర్శన బాబు, బాషా, వెంకటేశ్వరులు, చాముండేశ్వరి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు. నగరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎ స దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ విద్యార్థులు సామాజికసేవలో ప్రధాన పాత్ర వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ మనోహర్, ఎన్ఎస్ఎస్ అధికారి ధర్మారావు, భాస్కర్ రెడ్డి, సుకుమార్‌రెడ్డి, రాధయ్య, నరసింహులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# గాంధీ జీవితం మనకు అనుసరణీయం


- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- వాడవాడలా మహాత్ముడికి ఘన నివాళి



చింతలపట్టెడలో గాంధీకి నివాళి అర్పిస్తున్న స్థానికులు



మహాత్మునికు వందనం..



మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న కమిషనర్

[illegible]రి : మహాత్మా గాంధీ జీవితం మన జీవితాలకు ఆదర్శమార్గం అని డిగ్రీ కళాశాల [illegible]న్సిపాల్ అరుణ్‌కుమార్ తెలిపారు. మున్సిపల్, మండల ప్రాంతాల్లో బుధవారం [illegible]వ గాంధీజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల [illegible] గాంధీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాసం పోటీ[illegible] నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ [illegible]ణకుమార్ గాంధీజీ సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. అలాగే మున్సిపల్ [illegible]ధిలోని చింతలపట్టెడ తోపులోని గాంధీ విగ్ర[illegible]ం వద్ద గ్రామస్తులు చలువ పందిళ్లు వేసి, డాక్టర్ రాధయ్య, రమణారెడ్డి, మన్యం నరసింహులు, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, పీఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**నింద్రలో..**

నింద్ర : మండలంలోని పాదిరి గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా [illegible]డుతూ గాంధీ సిద్ధాంతాలను ఆశయాలను నేటికీ ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలిపారు. నేటి యువత కూడా గాంధీ మాటలను ఆచరించాలని కోరారు. తహసీలా[illegible]రు కార్యాలయంలో తహసీల్దారు వేంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ [illegible] పరిధిలో మహాత్మాగాంధీ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పుత్తూరు ఎంపీడీఓ

---

**నగరి, న్యూస్‌టుడే:** సత్యం, అహింస, శాంతి అనే మాటలకు అర్థాలను ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీ జీవితం యువతకు ఆదర్శం కావాలని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. అరుణకుమార్ పేర్కొన్నారు. కళాశాలలో బుధవారం జరిగిన గాంధీ జయంతి ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు వాస్యరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. నగరి పీసీఎన్ ఉన్నత పాఠశాలలో మహాత్మాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పి. రాకేష్‌రెడ్డి నివాళులు అర్పించారు. మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ ఆర్. బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానిధి, అల్లాబక్షు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. చింతలపట్టెడలో గాంధీ విగ్రహానికి గ్రామస్థులు నివాళులు అర్పించారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ అరుణకుమార్, అధ్యాపకులు

ఈనాడు - అక్టోబర్-3 2019.

# అఖండ భారత్ ఘనత పటేల్‌దే

పుత్తూరు: అఖండ భారతావని సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందుచూపు కారణంగానే సాకారమైందని డీఎస్పీ మురళీధర్ స్పష్టం చేశారు. గురువారం భారత మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జయంతిని పురస్కరించుకుని యూనిటీ ఫర్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత 560 సంస్థానాలను విలీనం చేసి దేశం విచ్ఛిన్నంగా కాకుండా కాపాడారని కొనియాడారు. హైదరాబాద్, జునాఘడ్ సంస్థానాల విలీనం పటేల్ నాయకత్వ పటిమకు నిదర్శనమన్నారు. విభిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్న భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. దేశసమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని స్పష్టం చేశారు. దేశ ప్రజల హృదయాల్లో పటేల్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం సీఐ వెంకటామిరెడ్డి ఏక్తా ప్రతిజ్ఞ చేయించారు. వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ రవిరాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, శేషాద్రి విద్యాసంస్థల చైర్మన్ కుప్పయ్యశెట్టి, వెంకటేశ్వరనాయుడు, గోపి పాల్గొన్నారు.

**ఎస్‌ఆర్‌ఎస్ డిగ్రీ కళాశాలలో..**

పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఏక్తా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ఐక్యమత్య ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రనాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్‌ఆర్‌ఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఐకమత్య ప్రతిజ్ఞ



ఏక్తాదివస్ ర్యాలీలో సీఐ సాయిప్రసాద్

**బీజేపీ ఆధ్వర్యంలో..**

స్థానిక బీజేపీ నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గురువారం చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆపస్ రాష్ట్ర గౌరవ సలహాదారు మేకల సుబ్రమణ్యం, నాయకులు కేఎన్ హరిబాబు, కోటకొండ బాబు, డీఎస్ వెంకటేష్, అంకయ్య పాల్గొన్నారు.

**వ్యూహరచనా పండితుడు పటేల్**

నగరి: స్వాతంత్య్ర భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకొనివచ్చి అఖండ భారతదేశాన్ని ఆవిష్కరించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యూహచతురత పండితుడని సీఐ సాయిప్రసాద్ అన్నారు. గురువారం రాష్ట్రీయ ఏక్తాదివస్ సందర్భంగా పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ కేడెట్లు నిర్వహించిన సమైక్యతా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ తొలి ఉపప్రధాన మంత్రిగా, హోంమంత్రిగా పటేల్ సేవలందించారన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శివశంకర్, ఎన్‌సీసీ అధికారి కార్తిక్ ఇతర అధికారులు పాల్గొన్నారు. డిగ్రీకళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ అరుణకుమార్ జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. భారతదేశంలో విలీనం కాని సంస్థానాలను ఎంతో ధైర్యసాహసాలతో విలీనంచేసి ఐక్యంగా ఉంచిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్, ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి, రాధయ్య, రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ధర్మారావు, శ్రీనివాసులు, తిరుమల వాసుదేవరావు, శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

**వడమాలపేటలో..**

వడమాలపేట: స్వాతంత్య్ర సమర యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 144వ జయంతి వేడుకలు మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఎస్వీపురం పంచాయతీ గంధవు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి పురవీధుల్లో చిత్రపటం ఊరేగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు మాట్లాడుతూ 560 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతి ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలసుబ్రమణ్యం, ఎన్ఎస్ఎస్ పీఓ సుధాకర్, ఉపాధ్యాయులు రామాంజనేయులు పాల్గొన్నారు.

# పటేల్‌తోనే దేశ ఐక్యత

**కార్వేటినగరం రోడ్డు కూడలి(పుత్తూరు), న్యూస్‌టుడే:** జాతి సమైక్యత కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అందరికీ ఆదర్శమని పుత్తూరు డీఎస్పీ మురళీధర్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరులోని కార్వేటినగరం రోడ్డులో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. పుత్తూరు బాలికల జూనియర్ కళాశాల, పుత్తూరు ఎస్వీపీ సెట్‌లో వల్లభాయ్ పటేల్ జయంతిని జరుపుకొన్నారు. సీఐ వెంకటరామిరెడ్డి, పుత్తూరు వాకర్స్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, గౌరవాధ్యక్షుడు డాక్టర్ రవిరాజు, వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు వెంకటేశులునాయుడు, ఎస్వీపీ సెట్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, పుత్తూరు బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

**నగరి, న్యూస్‌టుడే:** దేశంలోని సంస్థానాలను ఒక్కటి చేసి భారతదేశం ఒక్కటే అని చాటి చెప్పిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కుమనిషిగా నిలిచిపోయారని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ కె.మనోహర్, ఎన్ఎస్ఎస్ అధికారి ధర్మారావు, అధ్యాకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జాతీయ సమైక్యత మన అందరి బాధ్యత:** జాతీయ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని నగరి సి.ఐ.సాయిప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన దేశభక్తి ప్రతి పౌరునికి అవసరమన్నారు. పాఠశాల నుంచి నగరి బైపాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎన్‌సీసీ విద్యార్థులు, పోలీసులు, ఎస్.ఐ.శివశంకర్, ఎన్ఎస్ఎస్ అధికారి కార్తిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

**వడమాలపేట, న్యూస్‌టుడే:** దేశ ప్రగతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు అన్నారు.


8008535328 8008234889 ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) కొరకు.. 80085 13290 80085 97619 1800-425 ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచిత

Scanned with OKEN Scanner

తేది : 15/12/2019; పొట్టి శ్రీరాములు వర్ధంతి

# అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘననివాళి

నగరి : అమరజీవి పొట్టిశ్రీరాములుకు స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్‌కుమార్ ఆదివారం ఘననివాళులర్పించారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూజలు చేశారు. ఆయనకు నివాళులర్పిస్తూ 3 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా బాషా ప్రాతిపదిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటుచేయడానికి కారణం పొట్టిశ్రీరాములు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహారదీక్ష చేసి ఆయన అమరుడయ్యాడన్నారు. వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు లాంటి వ్యక్తులు పది మంది ఉంటే ఏడాదిలోనే స్వాతంత్ర్యం తెచ్చిపెట్టగలనని గాంధీతో కీర్తించబడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ అధికారి ధర్మారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు సుకుమార్‌రెడ్డి, రమణారెడ్డి, జీవనజ్యోతి, రాధయ్య తదితరులు పాల్గొన్నారు.



**పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు**

సాక్షి

# ప్రాణ త్యాగంతో అమరజీవిగా నిలిచారు

**నగరి, న్యూస్‌టుడే:** తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన పొట్టిశ్రీరాములు ఆంధ్రులకు అమరజీవిగా నిలిచిపోయారని నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డా.అరుణకుమార్ పేర్కొన్నారు. కళాశాలలో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించి పుష్పాంజలితో నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా భాష ప్రాతిపదిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది పొట్టిశ్రీరాములేనని పేర్కొన్నారు. తన జీవితాన్ని త్యాగం చేసి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం సాధించి స్వాతంత్ర్య సమరయోధుడుగా నిలిచిపోయారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె.మనోహర్, ఎన్ఎస్ఎస్ అధికారి ధర్మారావు, అధ్యాపకులు భాస్కరరెడ్డి, సుకుమార్‌రెడ్డి, రాధయ్య, జీవనజ్యోతి, రమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



**నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డా.అరుణకుమార్**


ఈనాడు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

సాక్షి


## బాలికలు ఏమరపాటుగా ఉండరాదు



సమావేశంలో మట్లాడుతున్న సీడీపీఓ

నగరి: బాలికలు ఏమరపాటుగా ఉండరాదని సీడీపీఓ కృష్ణవేణి తెలిపారు. మంగళవారం స్థానిక డిగ్రీకళాశాలలో ఆమె వైఎస్సార్ కిశోరి వికాశం మూడవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాలికల అక్రమరవాణ, రక్తహీనత నివారణ, చైల్డ్ హెల్ప్‌లైన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి అంశాన్ని బాలికలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏమరపాటుగా ఉండరాదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిరా ప్రియదర్శిని, మంగమ్మ, అధ్యాపకులు నరసింహారావు, ధర్మారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నివారించాలి



నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో కిశోర వికాసంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ కృష్ణవేణి

**నగరి, న్యూస్‌టుడే:** ప్రస్తుత ఆధునిక ప్రపంచంలోనూ బాల్యవివాహాలు కొనసాగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యావంతులదేనని నగరి ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణవేణి పేర్కొన్నారు. నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగళవారం వైఎస్ఆర్ కిశోర వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆమె మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను సైతం రూపుమాపాలని పిలుపునిచ్చారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ అరుణకుమార్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు


Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

# రేపటి తరానికి ఆదర్శంగా నిలవండి

నగరి : రక్తదానం చేయడం ద్వారా నేటి తరం వారు రేపటితరం వారికి ఆదర్శంగా నిలవాలని డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం డిగ్రీకళాశాలలో తిరుపతి అర్బన్, నగరి రూరల్ లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఉపయోగాలను తెలియజేశారు. విద్యార్థులు రక్తదానం చేసి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్‌పర్సన్ ప్రభాకర్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలు వీడితే అందరూ ప్రాణదాతలయ్యే అవకాశం ఉందన్నారు. లయన్స్‌క్లబ్ తిరుపతి ప్రెసిడెంట్ రాజారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలపై అవగాహన అవసరమన్నారు. అందుకే రూరల్‌వారితో కలిసి శిబిరం నిర్వహించామన్నారు. వ్యక్తిగతంగా తాను 40 సార్లు రక్తదానం చేశానని విద్యార్థులకు సూచించారు. చిత్తూరు ప్రభుత్వ రక్తనిధి వైద్యులు పురుషోత్తం మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన శారీకకంగా ఎలాంటి ఇబ్బందులు రావన్నారు. ఏడాదికి మూడుసార్లు రక్తదానం చేయవచ్చన్నారు. శిబిరంలో 76 యూనిట్లు రక్తాన్ని దాతలు అందించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు అందించే టీషర్టులను అతిథులు విడుదల చేసి వారికి అందించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ మనోహర్, తిరుపతి లయన్స్‌క్లబ్ కార్యదర్శి పద్మనాభశెట్టి, నగరి లయన్స్‌క్లబ్ డైరెక్టర్ రవిబాబు, ఉపాధ్యక్షుడు మహమ్మద్ షఫీ, డైరెక్టర్ రామ్మోహన్, పాస్ట్‌ప్రెసిడెంట్లు మోహన్, బాలసుబ్రమణ్యం, ట్రెజరర్ నందగోపాల్, ఎన్ఎస్ఎస్ అధికారి ధర్మారావు, ఎన్‌సీసీ అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు భాస్కర్ రెడ్డి, నరసింహులు, జీవనజ్యోతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం శిబిరం పరిశీలిస్తున్న అధ్యాపకులు, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు



ప్రభుత్వ డిగ్రీకళాశాలలో రక్తదాన శిబిరంలో ప్రిన్సిపల్, నగరి, తిరుపతి లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

# రక్తదానం ప్రాణదానంతో సమానం

నగరి, న్యూస్‌టుడే: వేగవంత ప్రపంచంలో ప్రమాదాలు జరిగే తీరు ఆందోళనగా ఉందని నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణకుమార్ పేర్కొన్నారు. కళాశాలలో నగరి, తిరుపతి లయన్స్‌క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్తదానంతో ప్రాణదాతలుగా నిలుస్తారని తెలిపారు. లయన్స్‌క్లబ్ జోన్ చైర్‌పర్సన్ ప్రభాకరరాజు మాట్లాడుతూ వైద్యరంగంలో ఉన్నతస్థాయిలో నైపుణ్యం సాధించినా, కృత్రిమ రక్తాన్ని సృష్టించలేదన్నారు. మొత్తం 76 యూనిట్లు చిత్తూరు ప్రభుత్వ రక్తనిధి కేంద్రం వైద్య బృందం సేకరించారు. కార్యక్రమంలో తిరుపతి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ పురుషోత్తం, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

25/01/2020; National Voters Day



# మెరుగైన ప్రజాస్వామ్యం.. ఓటుతోనే సాధ్యం


- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- ఓటు హక్కు వినియోగంపై అవగాహన
- మహిళలకు ముగ్గుల పోటీలు
- సీనియర్ ఓటర్లకు సన్మానం



నగరి: విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్



విజయపురం: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు



నింద్రలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధికారులు



పుత్తూరురూరల్: సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం

నగరి: మెరుగైన ప్రజాస్వామ్యం ఓటుతోనే సాధ్యమని తహసీల్దార్ బాబు అన్నారు. నగరి అసెంబ్లీ నియోజకవర్గంలోని 75 పోలింగ్ కేంద్రాల్లో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. తొలుత ఓటు నమోదు ప్రాముఖ్యతను తెలుపుతూ ఓంశక్తి ఆలయం వద్ద నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మానవహారం ఏర్పాటుచేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ఓటు నమోదులో, ఓటు వేయడంలో ప్రజలు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. ఎంపీడీఓ రామచంద్ర మాట్లాడుతూ రాచరిక పాలనకు స్వస్తి పలికి ప్రస్తుతం ప్రజల కొరకు, ప్రజలచేత ఎన్నుకునే ప్రజాస్వామ్య పాలనకు వచ్చామన్నారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు దరఖాస్తులను బూత్‌లెవల్ ఏజెంట్లకు అందజేయాలన్నారు. కొత్తగా వచ్చిన ఓటరు గుర్తింపు కార్డులను ఓటర్లకు పంపిణీ చేశారు. మండలస్థాయిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సీనియర్ ఓటర్లను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్, ఆర్ఐలు, వీఆర్వోలు, ఉపాధ్యాయులు, బూత్‌లెవల్ ఏజెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**డిగ్రీకళాశాలలో..**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.భాస్కర్ మాట్లాడుతూ ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసినపుడే అసలైన ప్రజాస్వామ్య దేశం అవుతుందన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మండలంలోని ఎం.కొత్తూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో, స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు, అధ్యాపకులు ఓటు విలువను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు. బాలురజూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు పాల్గొన్నారు.

**చాలా విలువైంది ఓటు..**

విజయపురం: ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ వినియోగించుకుని దాని విలువను ప్రతి ఒక్కరికీ చాటి చెప్పాలని తహసీల్దార్ రాము తెలిపారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. మహిళలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

**ఓటు హక్కుతో ప్రజాస్వామ్యం మనుగడ**

పుత్తూరు: ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యం మనుగడ సాధిస్తుందని పుత్తూరు తహసీల్దార్ జయరాములు అభిప్రాయపడ్డారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కుతో సమాజం కోసం, దేశం కోసం నిస్వార్థంగా పనిచేసే వ్యక్తులను పాలకులుగా ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అడ్డుకునేందుకు యువత నడుంబిగించాలని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రనాయుడు మాట్లాడుతూ ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చేందుకు భారత ఎన్నికల సంఘం ప్రతి ఏడాది ఓటరు దినోత్సవాన్ని జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్‌రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అన్ని సమస్యలను ఓటు హక్కుతోనే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. వైస్ ప్రిన్సిపల్ బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నింద్రలో..**

నింద్ర: మండల కేంద్రం నింద్రలో తహసీల్దార్ ప్రసన్నకుమార్, రెవెన్యూ సిబ్బంది పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటుకు నోటు తీసుకోవడం నేరమన్నారు.

**ఓటు వజ్రాయుధం**

పుత్తూరురూరల్: ఓటు వజ్రాయుధం అని గొల్లపల్లి జెడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. శనివారం పాఠశాలలో ఓటరు దినోత్సవాన్ని ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

Date: 21/06/2019.

International Yoga Day







Scanned with OKEN Scanner

Date: 12/07/2019.

Vanam - Manam Programme.









Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

Date: 20/07/2019.

Campus cleaning








Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

Date: 15/08/2019.

Independence Day celebrations



Date: 16/08/2019.

planitation.







Scanned with OKEN Scanner

Date: 30/08/2019.

# Botany Garden cleaning







Scanned with OKEN Scanner

Date: 13/09/2019.

Swachha Bharath Rally





Date: 20/09/2019.

Poshan Abhiyan Programme.







Scanned with OKEN Scanner

Date: 24/09/2019,

NSS Day celebrations







Scanned with OKEN Scanner

Date: 02/10/2019.

Gandhi's 150 Birth Anniversary







Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

Date: 31/10/2019.

National UnityDay Celebrations







Scanned with OKEN Scanner







Scanned with OKEN Scanner

Date: 17/12/2019.

YSR Kisora vikash Programme.







Scanned with OKEN Scanner

Date: 23/12/2019.

Blood Donation Camp






Date: 07/01/2020.

Sramadanam Programme








Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

Date: 25/01/2020.

National Voters Day




Scanned with OKEN Scanner

Date: 26/01/2020



Republic Day Celebrations







Scanned with OKEN Scanner







Scanned with OKEN Scanner

International Women's Day







Scanned with OKEN Scanner